కల్లేపల్లి ఆలయ ఆదాయం రూ. 26.72 లక్షలు

కల్లేపల్లి ఆలయం వద్ద వేలం నిర్వహిస్తున్న అధికారులు

దామరచర్ల, జూన్ 7: మండలంలోని కల్లేపల్లి బంగారు మైసమ్మ ఆలయానికి ఏడాది ఆదాయం రూ. 26.72 లక్షలు వచ్చినట్లు ఈఓ గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. 1-7-24 నుంచి 30-6-25 ఏడాది పాటుగా ఆలయం వద్ద ప్రసాదాలు పూజా సామగ్రి అమ్ముకునేందుకు దేవాదాయ శాఖ డివిజన్ పరిశీలకుడు రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం వేలం నిర్వహించారు. ఈ వేలంలో కొబ్బరికాయల అమ్మకానికి రూ.17.80 లక్షలు, పూలు అమ్ముకునేందుకు రూ. 2.22 లక్షలు, లడ్డూ విక్రయానికి రూ. 6.70 లక్షలు వేలం పాట ద్వారా ఆదాయం లభించినట్లు చెప్పారు. గతేడాది కంటే 4.57 లక్షలు ఆదాయం అధికంగా వచ్చిందన్నారు. దున్నపోతుల సమకూర్చుకునేందుకు, కొబ్బరి చిప్పలు, తలనీలాలు సేకరించేందుకు

గతంలో కంటే ఆదాయం తక్కువ పాటపోయినందున తిరిగి ఈనెల 14న వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ శారదపాచ్యానాయక్, ఆలయ కమిటీ చైర్మన్ భాష్యానాయక్, సభ్యులు భీమా, సోమమ్మ, జానకీరాములు పాల్గొన్నారు.

మోడు వారిన పల్లె ప్రకృతి వనాలు

నీరు, నిర్వహణ లేక ఎండిపోయిన మొక్కలు

గతంలో పచ్చదనంతో కళకళలాడిన దామరచర్ల పల్లె ప్రకృతి వనం

దామరచర్లలో ఎండిపోయిన పల్లె ప్రకృతి వనం

దామరచర్ల, జూన్ 7 : పచ్చదనంతో పల్లెలకే అందాలు తెచ్చిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఎండిపోయి దీని స్థితిలో అంద విహీనంగా కొట్టుమిట్టాడుతున్నాయి. గత ప్రభుత్వం మండలంలో పల్లె ప్రగతిలో భాగంగా 35 గ్రామ పంచాయితీల్లో 35 పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. సర్పంచులు కూడా పోటీ పడి ప్రకృతి వనాలను ఆయా గ్రామాల్లో సుందరంగా తీర్చిదిద్దారు. పండ్లు, ఆయుర్వేద, డిజైన్, సుగంధ పుష్పాల చెట్లను తెచ్చి నాటారు. నాలుగేండ్ల పాటు చెట్లను సంరక్షించారు. వాడపల్లి, వీర్లపాలెం, వీరప్పగూడెం, తిమ్మాపురం, రాజగట్టు తదితర గ్రామాల్లో మంచి సుందర దృశ్యాల చిత్రీకరించారు. గాంధీ బొమ్మ, బుద్ధుడు, తెలంగాణ తల్లి విగ్రహాలతో పాటుగా తెలంగాణ సంస్కృతి ఆవిష్కరించే విధంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఏడాది వేసవిలో ఎండలకు, నీటి ఎద్దడి కారణంగా నిర్వహణ లోపంతో పల్లె ప్రకృతి వనాలు అన్నీ ఎండిపోయి అందవిహీనంగా కనిపిస్తున్నాయి. వాడపల్లి గ్రామంతో పాటు రెండు, మూడు గ్రామాలు మినహా అన్ని గ్రామాల్లో వనాలు పూర్తిగా ఎండిపోయాయి. కేవలం దుబాయి చెట్లు మినహా మిగతా చెట్టన్నీ ఎండిపోయాయి.

విజయోత్సవ ర్యాలీకి అనుమతి తీసుకోవాలి

- ఎస్పీ చందనా దీప్తి

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, జూన్ 7 : నల్లగొండ,ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యుడిగా గెలుపొందిన అభ్యర్థి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తీసుకోవాలని ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. నల్లగొండ దుప్పలపల్లి ఎమ్మెల్సీ కౌంటింగ్ కేంద్రంలో మీడియా పాయింట్ వద్ద శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం ,వరంగల్ ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే వారిపై ఆర్.పి యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కేసు నమోదైన వారు భవిష్యత్‌లో పోలింగ్ ఏజెంట్లుగా అనర్హతలుగా ఉంటారని పేర్కొన్నారు. కౌంటింగ్ సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

నేడు సాగర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు రాక

నాగార్జునసాగర్,జూన్ 7: రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, కల్చరల్ అండ్ ఆర్కియాలజీ మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం నందికొండను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రదేశాలను మంత్రి పరిశీలించనున్నారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి శుక్రవారం బుద్ధవనంలో ఏర్పాట్లను పరిశీలించారు. వీరితో ప్రసాద్, బుద్ధవనం సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- కేతేపల్లి మండల సమావేశంలో ఎంపీపీ శేఖర్

కేతేపల్లి : మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్

కేతేపల్లి, జూన్ 7 ప్రస్తుత వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని వైద్యసిబ్బందికి ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సరైనా సమాచారం కలిగి ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరుతాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు.

గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ బి.శ్రీనివాస్‌రావు, జడ్పీటీసీ బొప్పని స్వర్ణల తసురేష్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పెదబొస్క మాధవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోతరాజు కుంటను పునరుద్ధరించాలి : సీపీఐ

చిట్యాల : కుంటను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

చిట్యాల, జూన్ 7 : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పోతరాజు కుంటలో వ్యర్థాలను తొలగించి, కుంటను పునరుద్ధరించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కుంటలో వ్యర్థాలను వేయడం వల్ల పరిసరాల ప్రజలు, జాతీయ రహదారిపై వెళ్లే వారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కుంటలోని అక్రమ కట్టడాలను కూడ తొలగించి కుంటను ఉపయోగంలోకి తేవాలని వారు కోరారు. ఈ విషయంపై గతంలో ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. కుంటను పరిశీలించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్ , పట్టణ కార్యదర్శి ఎస్‌కే షరీఫ్, నాయకులు దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, అంజయ్య ఉన్నారు.

స్కూల్ యూనిఫామ్ సకాలంలో అందించేందుకు చర్యలు

కుట్టిన దుస్తులను ఎంఈఓకు అందిస్తున్న ఐకేపీ సిబ్బంది

పెద్దఅడిశర్లపల్లి, జూలై 7 : విద్యార్థులకు సకాలంలో స్కూల్ యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈఓ తరి రాము అన్నారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టిన దస్తులను ఐకేపీ సిబ్బంది విద్యా శాఖకు అప్పగించారు. త్వరలో కుట్టిన దుస్తులను ఆయా పాఠశాలలో అందించే పాఠశాల తేరవగానే విద్యార్థులకు దుస్తులు అందిస్తామని తెలిపారు. ఈయన వెంట ఏపీఎం విజయ్‌కుమార్, సీసీలు ఇద్దయ్య శీనయ్య ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

తిరుమలగిరి (సాగర్): అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), జూన్ 7: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నెల్లికల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామస్తులు, తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించిన ఎంతో మంది నేడు గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా చూడాలని, పాఠశాలల ప్రారంభం కంటే ముందే టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కర్నాటి లింగారెడ్డి, ఎంఈఓ తరి రాము, కె.శ్రీనివాస్, పెరుమాళ్ల వెంకటేశం, వడిత్యా రాజు, సైదులు, శ్రీదేవి, సైదులు, శైలజ, మంగ, బిందు, అరుణాకుమారి, రాజేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మిర్యాలగూడ : బడిబాటలో భాగంగా మిర్యాలగూడ 35వ వార్డులో కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఇంటింటికీ తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్ అందించి నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు చెప్పారు. తల్లిందడ్రులు తమ పిల్లల మంచి భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేతేపల్లి, : మండల కేంద్రంలో బడిబాటను ఎంఈఓ మేక నాగయ్య శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ పోతెపాక సుశీల, హెచ్ఎం.నర్సిరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : 35వ వార్డు బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కేతేపల్లిలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈఓ నాగయ్య, ఉపాధ్యాయులు

లోడింగ్‌కు మిర్యాలగూడ లారీలను పెట్టాలి

గోదాం యాజమాన్యంతో మాట్లాడుతున్న లారీ అసోసియేషన్ సభ్యులు

మాడ్గులపల్లి, జూన్ 7: మండలంలోని కుక్కడం గ్రామంలోని లక్ష్మీనర్సింహ వేర్ హౌజ్ గోదాములో బయటి లారీలతో లోడ్లు తోలుకుంటున్నారని, అలా కాకుండా మిర్యాలగూడ అసోసియేషన్ లారీలను లోడింగ్ పెట్టి తమను ఆదుకోవాలని ది మిర్యాలగూడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్రి సురేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గోదామ్ యాజమాన్యానికి ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. 40 ఏండ్లుగా ఒక యూనియన్‌ను ఏర్పాటు చేసుకొని జీవనోపాధి కోసం తమ లారీలను సీరియల్ విధానంలో లోడింగ్ పంపుతున్నామని అన్నారు. ప్రస్తుతం బయటి లారీలతో గోదాంలో పత్తి, ఇతర లోడ్లుగా తోలుకుంటున్నారని, దాంతో తమ జీవనోపాధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా గోదాంలో సరుకులను తమ లారీల ద్వారా లోడింగ్ పెట్టి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అత్తూరి నవీన్‌కుమార్, రాంభద్రారెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ సభ్యులు

మిర్యాలగూడటౌన్, జూన్ 7 : వాసవీక్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులకు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లబ్ ఐపీసీ మిర్యాల శత్రయ్య, పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత గుంటూరు ఈశ్వరమ్మను అభినందించారు. కార్యక్రమంలో వాసవీగ్రేటర్ ప్రెసిడెంట్ రేపాల శ్రీనివాస్, సెక్రటరీ గుండా మల్లయ్య, కోశాధికారి గొనుగుంట్ల జనార్దన్, వైస్ ప్రెసిడెంట్ రంగాశ్రీనివాస్, ఆర్టీసీ ఎస్ఎం భిక్షమమ్మ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- పల్లా జనార్దన్‌రెడ్డి స్తూపావిష్కరణలో దేవేందర్‌రెడ్డి

గన్నెర్లపల్లిలో జనార్దన్‌రెడ్డి స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి

చందంపేట, జూన్ 7 : ఉమ్మడి చందంపేట మండలంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గన్నెర్లపల్లి గ్రామంలో శుక్రవారం పల్లా జనార్దన్‌రెడ్డి స్థూపాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాండురంగారెడ్డి, మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, నూనె రామస్వామి, ఆంజనేయులు, వెంగలయ్య, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, పల్లా రవీందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

సీతారాముల కల్యాణ మహోత్సంలో పాల్గొన్న భక్తులు

మునుగోడు,జూన్ 7 : మండలంలోని జమస్తాన్ పల్లి గ్రామంలో నిర్మించిన సీతారామాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం మండల పూజలో భాగంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాలకూరి నర్సింహ రమాదేవి, పంతంగి పద్మాస్వామి గౌడ్, జాజుల స్వామిగౌడ్, జాజుల పెద్ద అంజయ్య, పగిళ్ల సైదులు, ముంత మారేశ్, యాదగిరి, అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు : ఆర్ ఎం కృష్ణవేణి

నిడమనూరు/ మిర్యాలగూడ జూన్ 7 : వానకాలం సీజన్‌కు సంబంధించి వరి విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ సీహెచ్.కృష్ణవేణి తెలిపారు. నిడమనూరులో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని పీఏసీఎస్, ఏఆర్ఎస్కే, డీసీఎంఎస్, ఎఫ్ఎస్సీఎస్‌లకు విత్తనాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వరి విత్తనాలు కేఎన్ఎం-1638, ఎంటీయూ-1010, కేఎన్ఎం-118, జేజీఎల్-24423, కందులు ఎల్ఆర్‌జీ-52, ఐసీపీఎల్-87119 రకాల ధృవీకరించిన విత్తనాలు అందుబాటులో ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాలు కావాల్సిన రైతులు వివరాల కోసం 9849908757 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నిధుల దుర్వినియోగంపై చీఫ్ సెక్రటరీకి వినతి

కట్టంగూర్, జూన్ 7: జిల్లాలో 21 మండలాల తాసీల్దార్ కార్యాలయాల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం చీఫ్ సెక్రటరీ శాంతకుమారికి వినతి పత్రం అందజేసినట్లు మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన ఉబ్బని రాజు తెలిపారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం దుర్వినియోగం చేసిన నిధులను ప్రభుత్వం రికవరీ చేయాలని కోరారు.ఏసీబీ అధికారులు, రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు షురూ

చింతపల్లి సాయి బాబా ఆలయంలో గోపూజ నిర్వహిస్తున్న అర్చకులు

మాల్, జూన్ 7 : చింతపల్లి సాయిబాబా ఆలయ 17వ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో ఘం టారాధనలు, బేరుండ లక్ష్మీ నర్సింహ హోమం, సాయి కృష్ణ గోకులం(గోశాల) లక్ష్మీకామ దేను హోమం, పూర్ణహుతి నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరి శెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరె కృష్ణయ్యతో పాటు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తైక్వాండోతో చిన్నారుల్లో మానసికోల్లాసం

సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న మగ్బూల్ అహ్మద్

నల్లగొండ రూరల్, జూన్ 7: తైక్వాండో వేసవి శిబిరాలతో చిన్నారుల్లో మానసికోల్లాసం పెంపొందుతుందని యువజన, క్రీడాల జిల్లా అధికారి మగ్బూల్ అహ్మద్ అన్నారు. ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న తైక్వాండో వేసవి శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో తైక్వాండో జిల్లా కార్యదర్శి యాక స్వామి, ఎండీ నజీర్ ,ఎస్.నాగిరెడ్డి, శంకర్,లింగస్వామి , ప్రవీణ్, సిరి, ఉమేశ్ ,చంద్ర తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పట్టుకున్న రేషన్ బియ్యంతో పోలీసులు

మిర్యాలగూడ, జూన్ 7: మండలంలోని బాదలాపురం గ్రామంలో అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపారు. గ్రామానికి చెందిన బంటు కృష్ణ ఇంటి వరండాలో 15బస్తాల్లో సుమారు 7 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ ఉంచడంతో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. బంటు కృష్ణ, తన అన్న బంటు వెంకటేశ్వర్లు గ్రామాల్లో రేషన్‌కార్డు దారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ ఉంచి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం, జూన్ 7: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతు జరుగుతున్నందున శనివారం ఉదయం 8 నుంచి 12గంటల వరకు త్రిపురారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవీందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

మురుగు కాల్వలో పడి మహిళా మృతి

చందంపేట(దేవరకొండ), జూన్ 7 : దేవరకొండ పట్టణంలో గురువారం రాత్రి ప్రమాదవశాత్తు మురుగు కాల్వలో పడి మహిళ మృతి చెందింది. సీఐ నర్సింహులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాంపల్లి మండలానికి చెందిన దుబ్బ శోభ(45) వ్యక్తిగత పని నిమిత్తం గురువారం ఉదయం దేవరకొండకు వచ్చింది. సాయంత్రం పని ముగించుకొని బస్సు కోసం దేవరకొండ బస్టాండ్‌కు వెళ్లింది. బస్సులు లేకపోవడంతో రాత్రి వరకు వేచి చూసి చేసేది లేక దేవరకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు వైపునకు వెళ్లింది. ఈ క్రమంలోనే భారీ వర్షం కురవడంతో చీకట్లో మురుగు కాల్వను గుర్తించక పోవడంతోఅందులో పడిపోయి రక్తస్రావం జరిగి మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

సాగుకు సమాయత్తం

- విత్తనాలు విత్తే పనిలో రైతులు
- వర్షాలతో ఊపందుకున్న వానకాలం సాగు

చందంపేట : తెల్దేవర్‌పల్లిలో విత్తనాలు విత్తుతున్న రైతులు

శాలిగౌరారం శివారులో పత్తి విత్తనాలను విత్తుతున్న కూలీలు, అచ్చు తోలుతున్న రైతు

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రావడంతో రోహిణి కార్తెలోనే భూములు తడిసె విధంగా వర్షం కురిసింది. దాంతో పలు మండలాల్లో రైతులు వానకాలం సాగుకు సిద్ధం అవుతున్నారు. చెలకలను దున్నీ చదును చేయడంతో పాటు పత్తి విత్తనాలు విత్తే పనిలో నిమగ్నమయ్యారు. పత్తి పంటకు అనువైన గ్రామాలైన శాలిగౌరారం మండలం మాదారం కలాన్, పెర్కకొండారం, శాలిగౌరారం, జాలోనిగూడెం, చిత్తలూర్, వంగమర్తి, ఆకారం గ్రామాల్లో పత్తి విత్తనాలు విత్తుతున్నారు. ఇక చందంపేట మండలం తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి, ఉస్మాన్‌కుంట, బొల్లారంపట్టి, మోత్యతండా, కోరుట్ల, ముడుదండ్ల, చందంపేట, చిత్రియాల, పెద్దమూల, పోలేపల్లి గ్రామాల్లో రైతులు జోరుగా విత్తనాలు విత్తే పనిలో నిమగ్నమయ్యారు. వరి సాగు చేసే రైతులు సైతం నారుమళ్లను సిద్ధం చేస్తున్నారు.

-శాలిగౌరారం /చందంపేట, జూన్ 6

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

WALK-IN INTERVIEW

Teachers for **Social Studies (High School), English (Middle & High School) – B.Ed Graduates** in relevant subjects having minimum of 2 years' experience in a reputed School.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 10th & 11th June 2024 (Monday & Tuesday)** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.

Contact No: +91 9490436818 or +91 7997991494.